క్లుప్తంగా

ఉపాధి హామీ కూలీకి తేలు కాటు

అశ్వాపురం: మండల పరిధిలోని గొందిగూడెం గ్రామంలో ఉపాధి హామీ పనుల్లో గ్రామానికి చెందిన బుచ్చమ్మకు గురువారం తేలు కాటు వేసింది. పనులు చేస్తుండగా తేలు కాటు వేయ దంతో తోటి కూలీలు వెంటనే బుచ్చమ్మను అశ్వాపురం పీహెచ్‌సీకి తరలించి వైద్యం అం దించారు. పీహెచ్‌సీలో బుచ్చమ్మను ఎంపీడీఓ వరప్రసాద్ పరామర్శించారు.

ఇంకుడుగుంతలు నిర్మించుకోవాలి

అశ్వాపురం: ప్రతీ ఇంట్లో ఇంకుడుగుంతలు నిర్మించుకోవాలని ఎంపీడీఓ వరప్రసాద్ అన్నారు. అశ్వాపురం పంచాయతీలోని ఎస్సీ కాలనీలో గురువారం పంచాయతీ ఆధ్వర్యం లో ఇంటింటికి తిరిగి ఇంకుడుగుంతల నిర్మా ణంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంకుడు గుంతలతో భూగర్భజల మట్టం పెరుగుతుం దన్నారు. సర్పంచ్ బాణోత్ శారద, కార్యదర్శి కృష్ణచైతన్య, టెక్నికల్ అసిస్టెంట్ కాంతారావు, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

డ్రెయినేజీ నిర్మాణాలకు చర్యలు

అశ్వాపురం: మండల కేంద్రంలో, మొండికుంట గ్రామాల్లో ప్రధాన రహదారికి ఇరువైపులా డ్రెయినేజీ నిర్మాణ పనులకు ఆర్‌అండ్‌బీ అధికారులు చర్యలు చేపడుతున్నారు. గురు వారం డ్రెయినేజీ నిర్మాణానికి సంబంధించి మార్కింగ్ పనులు చేపట్టారు. త్వరతగతిన పను లు పూర్తి చేస్తామని ఏఈ రాంబాబు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి

అశ్వాపురం: మండల పరిధిలోని వెంక టాపురం గ్రామ పంచాయతీలోని పాలవాగు గ్రామంలో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ మణుగూరు డివిజన్ కార్యదర్శి మధుసూ దన్‌రెడ్డి, పార్టీ మండల ఆర్గనైజర్ కాంపాటి జీవన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురు వారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీ డీఓ వరప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు.

పార్టీని బలోపేతం చేయాలి

అశ్వారావుపేటరూరల్: గ్రామస్థాయిలో జన సేన పార్టీని బలోపేతం చేయాలని పార్టీ నియో జకవర్గ కోఆర్డినేటర్ డేగల రామచంద్రరావు(రాము) అన్నారు. మండల పరిధిలోని వినాయ కపురం గ్రామంలో గురువారం పార్టీ గ్రామ స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించి, ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో గుమ్మళ్ల పోసి, రామకృష్ణ, మడకం అశోక్, ముత్యాలరావు, నరేష్, చంటి ప్రసాద్, వినోద్, బాబీ, కుమార స్వామి పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం

దమ్మపేట: పొంగులేటి యూత్ ఆధ్వర్యాన నిర్వహిస్తున్నట్లు మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ గురువారం ప్రారంభమైంది. మండలంలోని పట్వారిగూడెంలో ఈ పోటీ లను పొంగులేటి వర్గం నాయకులు ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో జారే ఆదినారాయ ణ, కోటగిరి సత్యంబాబు, రామారావు, యర్ర గొర్ల రాధృకృష్ణ, పర్వతనేని ప్రసాద్, రావు రవిశంకర్, గోపీశాస్త్రి పాల్గొన్నారు.

స్వర్ణామృత ప్రాసన

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని జీయర్ మఠంలో వికాస తరంగిణి ఆధ్వర్యం లో 16 ఏళ్లలోపు వారికి స్వర్ణామృత ప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 60 మందికి చుక్కలు వేసినట్లు నిర్వా హకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుదిమె ల్ల మురళీ కృష్ణమాచార్యులు, రామం, హను మంతు శాస్త్రీ, రంగారెడ్డి, శ్రీనివాస్, వనజ, వైదేహి, వెంకటాచార్యులు పాల్గొన్నారు.

కవికి నివాళి

మణుగూరు రూరల్: కవి, రచయిత , కళాకారుడు గమిడి వెంకటేశ్వరరావు సంతాప సభ గురువారం నిర్వహించగా ఈ సందర్భం గా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. నివాళులర్పించిన వారిలో పిల్లా రిశెట్టి హరిబాబు, భూక్యా ప్రసాద్, గాజుల రమేష్, ఆవుల కనకయ్య, కవి ఎల్లయ్య, మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణమోహన్, గాండ్ల సురేష్, సీపీఐ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు ఆర్.లక్ష్మీనారాయణ, పార్టీ పట్టణ కార్యదర్శి సుధాకర్, తోట రమేష్, రాజబాబు, నాయుడు పాల్గొన్నారు.

కూలి డబ్బులు చెల్లించాలి

దుమ్ముగూడెం: ఉపాధి హామీ కూలీలకు 15 రోజులకోకసారి కూలీ డబ్బులు చెల్లించాలని ప్రతీ రోజు రూ.600 కూలి ఇవ్వాలని సీపీఎం నియోజకవర్గం కో కన్వీనర్ కారం పుల్లయ్య డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని నారాయణరావుపేట గ్రామపంచాయతీ గంగ వరం పర్యటించి ఉపాధి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ మండల కమిటీ సభ్యులు సరియం ప్రసాద్, నూప అర్జున్, నూప గంగరాజు, వెంకటేశ్వర్లు, వెంకన్న బాబు, నూప మంగమ్మ, మడకం రవి, వెంక టమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఈసారైనా అవార్డు దక్కేనా?!

కాయకల్ప అవార్డు బరిలో భద్రాచలం ఏరియా ఆస్పత్రి

- గతంలో రాష్ట్ర స్థాయిలో మూడు సార్లు మొదటి బహుమతి
- గత ఏడాది మాత్రం వెనుకబాటు



భద్రాచలం ఏరియా ఆస్పత్రి


గతంలో ఆస్పత్రిని సందర్శించిన కాయకల్ప బృందం (ఫైల్)

భద్రాచలంఅర్బన్: ప్రజలకు మేలైన వైద్యసేవలు అందుతున్నప్పటికీ రకరకాల కారణాలతో భద్రాచ లం ఏరియా ఆస్పత్రికి గతేడాది కాయకల్ప అవార్డు దక్కకపోవడంతో ఈసారైనా వస్తుందా, లేదా అని అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కాయకల్ప బృందం నాణ్యతాప్రమాణాలు, వ్యాధి సంక్రమణ, నియంత్రణ, పారిశుద్ధ్యం, పరిశుభ్రత తదితర అం శాలతో పాటు మొత్తం 18 అంశాల్లో పరిశీలించి మార్కులు కేటాయిస్తారు. తద్వారా కాయకల్ప అవార్డుకు ఎంపిక చేస్తారు.

మరమ్మతులకు నోచుకోని పాత భవనం

ఏరియా ఆస్పత్రిలోని పాత భవనం కాయకల్ప అవార్డుకు అడ్డుగా నిలుస్తోందా అనే చర్చ సాగు తోంది. భవనం పెచ్చులు ఊడి పడుతుండడం ఇబ్బందిగా మారింది. ఇటీవల రూ.44 లక్షలతో కొన్ని పనులు ప్రారంభించినా కాంట్రాక్టర్ అనారోగ్యం కారణంగా పనుల నిర్వహణలో అలస త్వం జరుగుతోంది. దీంతో పాత భవనంలో వైద్యం అందించడం వైద్యులు, సిబ్బందికి సవాల్‌గా మారిందనే చెప్పాలి. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం తో పాటు ఏపీ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా నుంచి కూడా ప్రజలు ఇక్కడకు వైద్యం కోసం వస్తుంటారు. రానున్న వర్షాకాలం సీజన్‌లో తాడికి పెరగనుండ గా.. పాత భవనాన్ని పూర్తి స్థాయిలో వినియోగం లోకి తీసుకురావాల్సిన అవసరముంది.

ఆస్పత్రికి అన్ని సౌకర్యాలు

భద్రాచలం ఏరియా ఆస్పత్రికి కాయకల్ప అవార్డు పొందడానికి అన్ని విధాలా అర్హతలు ఉన్నాయి. అన్ని సౌకర్యాలతో నూతన భవనం, బెడ్లు, ఆక్సిజన్ ప్లాంట్, ఆపరేషన్ థియేటర్, డయాలసిస్ సేవలు అందుబాటులో ఉన్నాయి. కానీ వైద్యం అందించే విషయంలో సరిపడా వైద్యులు లేక ఉన్న వారిపై భారం పడుతోంది. ఏదైనా సమస్య వచ్చినప్పుడు మాత్రం తాత్కాలికంగా పరిష్కరిస్తున్న అధికారులు పూర్తిస్థాయి దృష్టి సారించడం లేదనే విమర్శలున్నాయి.

మొదలుకాని టీ హబ్ సేవలు

ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం ఏరియా ఆస్పత్రికి నాలుగు రాష్ట్రాల ప్రజలు వైద్యం కోసం వస్తుం టారు. సీజనల్ వ్యాధుల సమయాన రక్తపరీక్షల సం ఖ్య పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఆస్పత్రుల లో టీ హబ్ సేవలు ప్రారంభించింది. కొత్తగూడెం జిల్లా ఆస్పత్రిలోనూ ఈ సేవలు మొదలైనా భద్రాచ లంలో మాత్రం ప్రారంభం కాలేదు. వీలైనంత త్వర గా అధికారులు టీ హబ్ సేవలను భద్రాచలం ఏరియా ఆస్పత్రిలో ప్రారంభిస్తే ఎంతో మంది నిరు పేదలకు ఉపయోగపడుతుంది.

ఆరోసారి అవార్డు కొట్టేనా..?

భద్రాచలం ఏరియా ఆస్పత్రికి నిర్వహణ, సేవల్లో గతంలో ఐదు సార్లు కాయకల్ప అవార్డు లభించిం ది. 2016–17లో మొదటి బహుమతి (రూ.20 లక్ష లు), 2017–18లో ద్వితీయ బహుమతి(రూ.15 లక్షలు), 2018–19లో మొదటి బహుమతి(రూ.20 లక్షలు), 2019–20లో ప్రోత్సాహకం(రూ.లక్ష), 2020–21లో మొదటి బహుమతి (రూ. 20 లక్షలు) లభించినా 2022లో ఎంపిక కాలేదు. దీంతో ఈసారై నా అధికారులు కాయకల్ప అవార్డుకు ఎంపికయ్యే అన్ని ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే కేంద్రబృందం పరిశీలన కూడా పూర్తయినందున ఈ ఏడాది భద్రా చలం ఏరియా ఆస్పత్రికి కాయకల్ప అవార్డు తప్పక వస్తుందని నమ్మకంగా ఉన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం



ఏరియా ఆస్పత్రికి కాయకల్ప అవార్డు దక్కించుకునే అర్హతల న్నీ ఉన్నాయి. జాతీయ పరిశీలన బృందం 14 విభాగాల్లో పరిశీలించి వెళ్లింది. అయితే, అవార్డు వస్తుందా, రాదా అనే విషయాన్ని పక్కన పెడితే ప్రభుత్వ ఆస్పత్రిపై నమ్మకంతో వచ్చే ప్రజలకు మెరుగైన సేవలందిస్తున్నాం. ఇక్కడ చికిత్స చేయించుకుని సంపూర్ణ ఆరోగ్యంతో నవ్వుతూ వెళ్లే వారిని చూస్తే చాలు అదే అవార్డు అనిపిస్తుంది.

– డాక్టర్ రామకృష్ణ, ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్

క్రీడారంగానికి ప్రత్యేక ప్రాధాన్యత

- పినపాక ఎమ్మెల్యే, విప్ రేగా కాంతారావు


క్రీడాకారులను అభినందిస్తున్న విప్ రేగా కాంతారావు

మణుగూరు రూరల్: తెలంగాణ ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ ప్రభుత్వం క్రీడాకారులు, క్రీడారంగం అభి వృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన కరకగూడెం జట్టు క్రీడాకారులు గురువారం కాంతారావును మణుగూరు క్యాంపు ర్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయన కోచ్‌లు కొమరం వెంకటనారాయణ, పీడీలు ఎస్.బాలసుబ్రహ్మణ్యం , కె.నిరాజ్‌కుమార్ అభినందించి మాట్లాడారు. ఆ తర్వాత మండలానికి చెందిన తమ్మినేని యాదగిరి, టి.విజయ్‌కుమార్, తోటకూరి సతీష్‌కు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంతారావు అందజేశారు. కాగా, సీతంపేట గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పినపాక మండలం ఉపసర్పంచ్ లు సంఘం అధ్యక్షులు కొండేరు నాగభూషణం తదితరులు విప్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో సీసీ రోడ్లు, శివాలయం అభివృద్ధికి నిధు లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమా ల్లో మణుగూరు జెడ్పీటీసీ పోశం నరసింహారావు, సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, బీఆర్‌ఎస్ మం డల అధ్యక్షుడు పి.సతీష్‌రెడ్డి, నాయకులు ముత్యం బాబు, అడపా అప్పారావు, పోలిశెట్టి సత్తిబాబు, దాట్ల వాసుబాబు, జి.రాంబాబు, కె.రామారావు, రాము, శ్రీను, దుర్గారావు, సంతోష్ పాల్గొన్నారు.

ఉద్యానవన పంటలపై దృష్టి సారించాలి


జీలుగులు పంపిణీ చేస్తున్న ఏడీఏ తాతారావు

పినపాక: రైతులు ఉద్యానవన పంటలపై దృష్టి సారించాలని, వరి పంటలు కాకుండా ఇతర పం టలు వేసేందుకు ముందుకు రావాలని ఏడీఏ తాతారావు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం మండల పరిధిలోని ఈ బయ్యారం గ్రామంలో రైతు లకు రాయితీలో జీలుగులు పంపిణీ చేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంలో నీటి లభ్యత ఎక్కువగా ఉండటంతో ఉద్యానవన పంటలైన పామాయిల్ సాగు చేయాలని, మార్కెట్లో పామాయిల్ పంటకు మంచి ధర పలుకుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ వెంకటేశ్వర్లు, ఏఈఓ లక్ష్మణరావు, కె.రమేష్, డి.కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం, మంత్రులను కలిసిన ఎమ్మెల్యే


సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, సీఎస్ శాంతికుమారితో ఎమ్మెల్యే నాగేశ్వరరావు

అశ్వారావుపేటరూరల్/దమ్మపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌తోపాటు పలువురు మంత్రు లను అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వర రావు గురువారం కలిశారు. హైదరాబాద్‌లో తొలుత సీఎం కేసీఆర్‌ను కలిసిన ఆయన నియోజక వర్గంలోని అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డి పల్లి, ములకలపల్లి మండలాలకు సెంట్రల్ లైటింగ్ మంజూరు చేయడంతోపాటు, పోడు హక్కు పత్రా లు, అశ్వారావుపేటలో డయాలసిస్, బ్లడ్ బ్యాంక్‌ను మంజూరు చేయడంపై కృతజ్ఞతలు చెప్పారు. అలాగే సీతారామ ప్రాజెక్ట్ కింద భూములు కోల్పో యిన రైతులకు నష్టపరిహారం, చండ్రుగొండ మండ లం వెంగళరావు ప్రాజెక్టుకు సంబంధించి దశాబ్దా లుగా పెండింగ్‌లో ఉన్న నష్ట పరిహారం విషయమై సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావును కలిసిన ఎమ్మెల్యే అశ్వా రావుపేటలో వంద పడకల ఆస్పత్రి, వినాయక పురం, దమ్మపేట మండలంలోని పట్వారీగూడెం, దమ్మపేటలో ఇరవై నాలుగు గంటల వైద్య సౌకర్యా న్ని కల్పించాలని విన్నవించారు. ఇంకా మంత్రులు నిరంజన్‌రెడ్డి, అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిని కలిసి నియోజకవర్గంలోని అభివృద్ధి పనుల ప్రతిపాదన లు సమర్పించారు.

అసెంబ్లీ తీర్మానాన్ని రద్దు చేయాలి


అశ్వారావుపేటరూరల్: క్యాంప్ కార్యాలయ తలుపులకు వినతిపత్రం అంటిస్తున్న నాయకులు

భద్రాచలంటౌన్: తెలంగాణ ప్రభుత్వం 11 బీసీ ఉప కులాలకు ఎస్టీ జాబితాలో కలుపుతూ చేసిన అసెం బ్లీ తీర్మానాన్ని వెంటనే రద్దు చేయాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్య నారాయణ డిమాండ్ చేశారు. ఆదివాసీ ఎమ్మెల్యేల ఇళ్లు, క్యాంపు కార్యాలయల ముట్టడి కార్యక్రమంలో భాగంగా ఆదివాసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో గురువారం భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యాన్ని ముట్టడించి నిరసన తెలిపారు. ఈ కార్యక్ర మంలో వాసం రామకృష్ణ, చిచడి శ్రీరామూర్తి, కెచ్చల కల్పన, ఉష కిరణ్, సురేష్, చిట్టిబాబు, వీర స్వామి తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులాలను ఎస్టీ జాబితాలో కలిపే అసెంబ్లీ తీర్మా నాన్ని తక్షణమే రద్దు చేయాలని, లేనిపక్షంలో గిరిజన ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేయాలని ఆదివాసీ జేఏసీ బాధ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురుకు స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద జేఏసీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి, ఆఫీసు తలుపునకు వినతిపత్రాన్ని అం టించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కమిటీ బాధ్యు లు పి.దుర్గారావు, ఊకే ముత్తయ్య, సోడెం ధర్మ రాజు, జెట్టి లక్ష్మణ్‌రావు, స్వామి, విజయ్‌కుమార్, పూనెం వెంకటస్వామి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మణుగూరు రూరల్: ఆదివాసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించారు. తొలుత ఆదివాసీ నాయకులు అంబేడ్కర్ సెంటర్ నుండి క్యాంప్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి. క్యాంప్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. అనం తరం డిమాండ్ల పత్రాన్ని కార్యాలయ ఇన్‌చార్జ్‌కు అందజేశారు. నాయకులు ఉషాకిరణ్, గొగ్గల ఆర్కే దొర, వర్సా శ్రీనివాసరావు, కొమరం శ్రీను, నరసిం హరావు, రామ్మూర్తి, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.


భద్రాచలంటౌన్: నిరసన తెలుపుతున్న జేఏసీ నాయకులు


మణుగూరు రూరల్: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట..

ఎంసెట్‌లో ‘లిటిల్ ఫ్లవర్స్’ ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలో లిటి ల్‌ఫ్లవర్స్ కళాశాల విద్యార్థులు గురువారం ప్రకటించిన ఎంసెట్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనభరిచారు. ఎంపీసీ విభాగంలో పి.సాహిత్ 4,128 ర్యాంకు సాధించి భద్రాచ లం నియోజకవర్గ టాపర్‌గా నిలివగా బైపీసీ విభాగంలో బి.శార్వాణి పావని 9,080, మేఘన 9,571 ర్యాంకులు సాధించారు. వీరితో పాటు మరో 50 మంది విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించిన్నట్లు డైరెక్టర్లు మాగంటి వరప్రసాద్, మాగంటి రమేష్ బాబులు తెలిపారు. ఈ మేరకు ప్రతిభ కనభ రిచిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు.

ప్రభుత్వ విద్యార్థుల ప్రతిభ

బూర్గంపాడు: ఎంసెట్‌లో బూర్గంపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యా ర్థులు ప్రతిభ కనబరిచారు. బైపీసీలో ఎస్.మే ఘన 24,000 ర్యాంకు, ఎంపీసీలో పైడి వెంకటే శ్వర్లు 14,668వ ర్యాంకును సాధించారు. ఎం సెట్‌లో మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థు లను కళాశాల ప్రిన్సిపాల్ చిన్నా, అధ్యాపకులు అభినందించారు.

పేదలకు ఇళ్లు ఇవ్వాలి

చండ్రుగొండ : మండలంలోని అర్హులైన పేద లందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయా లని సీపీఎం ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రసన్నకు గురువారం వినతపత్రం అందిం చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్దిని వేణు, రాయి రాజా, విప్పర్ల వెంకటేశ్వర్లు, దాసరి సీతారాములు, చల్లపల్లి రాజా, పవన్, వంశీ, కాంతారావు, కళ్యాణ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం


విద్యార్థినిని సన్మానిస్తున్న కలెక్టర్ అనుదీప్

మణుగూరు రూరల్: ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులను కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ గురువారం తన ఛాంబర్‌లో సన్మానిం చారు. కళాశాలకు చెందిన యశో మాధురి, రవికు మార్, తేజశ్రీ, లహరీ ప్రైవేట్ కళాశాలకు ధీటుగా మార్కులు సాధించారన్నారు. అనంతరం ఐఐటీ జేఈఈ స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఇంటర్మీడి యట్ నోడల్ అధికారి సులోచనరాణి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ యూసఫ్ పాల్గొన్నారు.

‘ప్రజా గర్జన’ను జయప్రదం చేయాలి

దుమ్ముగూడెం: ప్రజల సమస్యల పరిష్కారానికి కొత్తగూడెంలో జూన్ 4న జరిగే ప్రజాగర్జనకు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయా లని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటే శ్వర్లు పిలుపునిచ్చారు. గురువారం రేగుంట గ్రామం లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఏళ్ల నుంచి గిరిజన సాగులో ఉన్న పోడుభూములకు పట్టాలివ్వాలని ప్రగల్లపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి చేసి లచ్చిగూడెం మీదుగా కొత్తపల్లి చెరుపల్లి వరకు సాగునీరు అందించాలన్నారు. పార్టీ జిల్లా సమితి సభ్యులు నోముల రామిరెడ్డి, బల్ల సాయికు మార్, పెనుబల్లి లక్ష్మీబాయి, రమేష్, రాజు, బాల కృష్ణ, రామారావు, ధర్మయ్య, జానకి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

మణుగూరు రూరల్: సింగరేణి సీఎస్ఆర్ నిధులతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జీఎం దుర్గం రామచందర్ అన్నారు. సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని సింగరేణి ప్రభావిత ప్రాంతమైన గాంధీనగర్‌లో గురువారం పర్యటిం చారు. ఈ సందర్భంగా సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. తమ ప్రాంతంలో సీసీ రోడ్లు నిర్మించాలని, శ్రీరాముని ఆలయానికి సం బంధించిన సమస్యను పరిష్కరించాలని కోరారు. ఎస్ఓటు జీఎం లలిత్‌కుమార్, ఏజీఎం సివిల్ వెంక టేశ్వర్లు, యూసఫ్ షరీఫ్, శ్రీను, పుల్లయ్య, పొట్టయ్య, పాపయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బయటపడ్డ రాగి నాణేలు


ధ్వజస్తంభం కందకంలో బయటపడ్డ రాగి నాణేలు

దమ్మపేట: మండల కేంద్రంలోని శ్రీవేణుగోపాల స్వామి ఆలయంలో జరుగుతున్న పునర్నిర్మాణ పనుల్లో గురువారం రాగి నాణేలు బయటపడ్డాయి. దమ్మపేటలో వేణుగోపాల స్వామి ఆలయ ధ్వ జస్తంభ పునఃప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా తవ్వ కాలు జరపగా పాతకాలం నాటి నాణేలు కందకం నుంచి బయల్పడ్డాయి. నాణేలు గతంలో ధ్వజస్తం భ ప్రతిష్ఠ కార్యక్రమంలో వినియోగించినవేనని పురోహితులు మారుతీశర్మ, కమిటీ సభ్యులు పసు మర్తి వీరేశ్వరరావు, సత్తిపండు తెలిపారు.

బీసీ గురుకుల పాఠశాలకు కొత్త భవనం

అశ్వారావుపేటరూరల్: స్థానిక గౌతమి పాఠశాల సమీపంలోగల ఓ భవనాన్ని బీసీ గురుకుల పాఠశా లకు కేటాయించారు. గతంలో ఉన్న భవనంలో వస తులు, సౌకర్యాలు సక్రమంగా లేకపోవడంతో విద్యార్థులు గడిచిన కొన్నేళ్లుగా ఇబ్బందులు పడు తున్నారు. సమస్యలను దృష్టిలో పెట్టుకొని మరో ప్రైవేటు భవనాన్ని ఆ శాఖ అద్దెకు తీసుకోగా, ఈ భవనాన్ని స్థానిక ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ.. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలను కల్పించాలనే ఉద్దేశంతో నూతన భవనంలోకి పాఠ శాలను మార్చేలా స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వర రావు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్ర మంలో హెచ్‌ఎం నరసింహారావు, ఎంపీటీసీ వేముల భారతి, నాయకులు మందపాటి మోహన్ రెడ్డి, సత్యవరపు సంపూర్ణ, సతీష్ రెడ్డి, శీమకుర్తి సుబ్బారావు, లయన్స్‌క్లబ్ సభ్యులు కంచర్ల భాస్కర్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాగునీటి డ్రమ్ముల పంపిణీ


పంపిణీ చేసిన డ్రమ్ములతో గొత్తికోయలు, అధికారులు

చండ్రుగొండ : మండలంలోని బెండాలపాడు గ్రామశివారు ఎర్రబోడులో నివాసముంటున్న ఆదివాసీ గొత్తికోయలకు తాగునీటి డ్రమ్ములను ఎం పీడీఓ జీ.రేవతి గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గొత్తికోయలు తాగునీటికి పడుతున్న ఇబ్బందులపై కలెక్టర్ సూచ నల మేరకు ఐటీడీఏ ఆధ్వర్యంలో డ్రమ్ములు మం జూరయ్యాయన్నారు. సర్పంచ్ పూసం వెంకటే శ్వర్లు, ఉపసర్పంచ్ బాలునాయక్, ఎంపీటీసీ బొర్రా లలిత, సెక్రటరీ సతీష్ పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు


బూర్గంపాడు: విత్తన దుకాణంలో తనిఖీలు నిర్వహిస్తున్న టాస్క్‌ఫోర్స్ అధికారులు


అన్నపురెడ్డిపల్లిలో..


భద్రాచలంఅర్బన్: విత్తన దుకాణంలో తనిఖీ..

భద్రాచలంఅర్బన్: నకిలీ విత్తనాలు విక్రయించి రైతులను మోసం చేయాలని చూసే వారిపై కఠినచ ర్యలు తీసుకుంటామని భద్రాచలం టౌన్ సీఐ నాగ రాజు రెడ్డి హెచ్చరించారు. పట్టణంలోని వివిధ విత్తన దుకాణాల్లో ఆయన ఏఓ అనిల్, టాస్క్‌ఫోర్స్ అధికారులతో కలిసి గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేస్తామన్నారు. రైతులు కూడా అన్ని వివరాలు పరిశీలించాకే విత్త నాలు కొనుగోలు చేయాలని, ప్రతీ కొనుగోలుకు రశీదు తీసుకోవాలని సూచించారు. అలాగే, పట్టణంలోని కూనవరం రోడ్డులోని అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు సీఐ తెలిపారు.

బూర్గంపాడు: మండల పరిధిలోని విత్తన దుకాణాల లో గురువారం టాస్క్‌ఫోర్స్ అధికారులు విస్తృతం గా తనిఖీలు చేశారు. విత్తన దుకాణాల లైసెన్సులు, విత్తన ప్యాకెట్ల ఇన్వాయిస్‌లు, అమ్మకపు రశీదులు పరిశీలించారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ.. రైతులు లైసెన్స్‌లు కలిగిన దుకాణాలలోనే విత్తనాలను కొనుగోలు చేయాలన్నారు. ఈ తనిఖీలలో టాస్క్‌ఫోర్స్ అధికారులు ఏడీఏ లాల్‌చంద్, ఏఓ శంకర్, ఎస్సైలు సంతోష్ సురేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లిలో..

అన్నపురెడ్డిపల్లి: నకిలీ విత్తనాలు విక్రయించే వ్యాపా రులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏఓ అనూష హెచ్చరించారు. మండలంలోని విత్తనాలు, ఎరు వుల దుకాణాల్లో ఎస్సై షహీనాతో కలిసి ఆమె తనిఖీలు చేపట్టాక పలు సూచనలు చేశారు. నకిలి విత్తనాలను రైతులు గుర్తిస్తే వెంటనే వ్యవసాయ అధికారులు, పోలీసులకు సమాచారం అందిం చాలని కోరారు. ఏఈఓ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.